
# రాష్ట్రంలో ప్రజా హక్కులను హరిస్తున్న వైసీపీ ప్రభుత్వం

**- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**

పెనుకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సవిత

రాష్ట్రంలో ప్రజా హక్కులను వైసీపీ ప్రభుత్వం వారిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహఖ కార్యదర్శి సవిత అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఓటుఅనేది ప్రజల ప్రాథమికహక్కుఅని సద్వినియోగం చేసుకోనీయకుండా వైసీపీశ్రేణులు అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని విమర్శించారు. కుల, మత, ప్రాంతం చూడడం ప్రజల సాక్షిగా ప్రమాణం చేసిన జగన్నేడు ప్రజల పట్ల భస్మాసుడయ్యారని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ ధ్యేయంగా చేసుకొని వాలంటీర్ వ్యవస్థ ఫార్మ్-8 ద్వారా స్థానిక వైసీపీ నాయకులతో ఓట్ల తొలగించే కుట్రలు చేస్తున్నారు మండిపడ్డారు. టిడిపి రశేణులు ప్రతి ఒక్కరూ తమ ఓ ట్లతోపాటుగా మీ వార్డుల్లో ప్రజల ఓట్లను ఒకటికి రెండు సార్లు పరిశీలించి కొత్త ఓట్లతోపాటు సరైన డోర్ నెంబర్లు, చిరునామాలు మార్చుకునేవిధంగా అడుగులువేయాలని ఆమెపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీఎంపిపినరసింహులు, ఆడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, త్రివేంద్రనాయుడు, ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, వాసుదేవరెడ్డి, వెంకటేష్, రాము, రంగనాథ్, రవి పాల్గొన్నారు.

# డిఎల్ఆర్ కాలనీలో తాగునీటి కొరత తీర్చండి

**- కమిషనర్‌కు వినతిపత్రం**

ధర్మవరం టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త


మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణ పరిధిలోని 29వ వార్డుకు చెందిన డిఎల్ఆర్ కాలనీలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని తీర్చాలని మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు మున్సిపల్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను కాలనీ వాసులు గోనుగుంట్ల దృష్టికి తీసుకపోవడంతో ఆయన సూచనల మేరకు శుక్రవారం మున్సిపల్ కమీషనర్ బండి శేషన్నకు వినతి పత్రం సమర్పించారు. కాలనీలో తవ్విన బోరుబావుల నుండి 15 రోజుల నుండి ఉప్పు నీరు రావడంలేదని దీంతో తాగునీటికి కటకట ఏర్పడిందని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. కనీసం నీళ్ళ ట్యాంకుల ద్వారా కూడా తాగునీరు సరఫరా చేయలేదని వారు వాపోయారు. ఈ కాలనీకి ఇంతవరకూ కనీస మౌళిక సదుపాయాలైన తాగునీరు, సిసి రోడ్లు, మురికి కాలువలు కూడా కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ కాలనీలోని ఉప్పునీటి బోరును మరమ్మత్తులు చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సరితాల దస్తగిరి, డిష్ రాజు, దుస్సా క్రిష్ణ, రాప్తాడు రాము, నారాయణస్వామి యాదవ్, నబీరసూల్, సయ్యద్ బాబా, గంధమనేని నారాయణస్వామి, హరిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రద్దు చేసిన పథకాలను తక్షణం పునరుద్దరించండి

**- బిజెపి ఎస్సీ మోర్చ డిమాండ్**

పెనుకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


వినతిపత్రం అందిస్తున్న బిజెపి నాయకులు

ఎస్సీ కార్పోరేషన్‌లో రద్దు చేసిన 26 పథకాలను తక్షణ పునరుద్దరించాలని బిజెపి ఎస్సీ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు తంగేడిగంట ఆనంద్ ఆధ్వర్యంలో పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ క్యాంప్ ఆఫీస్‌లో కలిసి వినతిపత్రం అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీల అభివృద్ధి, సంక్షేమంపై అసెంబ్లీలో మా వాణి వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోవింద, జిల్లా కార్యదర్శి ఎనుముల రామకృష్ణ, జిల్లా ఫైనాన్స్ సభ్యులు అంగడి రామాంజినేయులు, రవి, అంజి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కులగణన ప్రారంభం బిసి కులాల అదృష్టం

- అధికారులు పకడ్బందీగా కుల గణన చేపట్టాలి
- సంచార జాతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర


మాట్లాడుతున్న పొగాకు రామచంద్ర

పెనుకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో కుల గణన బిసి కులాల అదృష్టమని రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జనగణన తప్ప కుల గణన జరగలేదని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కుల గణనతో సాధించబోతున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఏపి రాష్ట్ర కుల గణన జిల్లా స్థాయి సదస్సుకు పొగాకు రామచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిసి కులాల కుల గణనలో జిల్లా స్థాయి అధికారులు గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబాన్ని జల్లెడ పట్టాలని, పకడ్బందీగా కుల గణన చేపట్టాలన్నారు. ప్రత్యేకంగా సంచార జాతులపై దృష్టి పెట్టాలని బిసి, ఎస్సీ, ఎస్టీల్లో 13 కులాలు సంచార జాతులుగా 18 కులాలు డిఎన్టీ జాబితాలో ఉన్నాయని ఆయన వివరించారు. బ్రతుకుతెరువు నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలస వెళ్తుంటారని అటువంటి కులాలను ప్రత్యేకంగా గుర్తించి కుల గణన చేపట్టాలని పొగాకు వివరించారు.

# మౌలిక వసతులు-సూక్ష్మ ప్రణాళికపై శిక్షణ

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త


శిక్షణను అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి ఎంఆర్‌విలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు మౌలిక వసతులు, సూక్ష్మ ప్రణాళికపై, ఎంఈఓ ప్రసన్నకుమార్‌నాయుడు, ఆర్‌పిడి కేశవరెడ్డి, శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని, మౌలిక వసతులు, విద్యలో నాణ్యత, భౌతిక వసతులు, ఆసరా ప్రాంతంలోని వసతులపై మొదలగు టిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సిబ్బంది, ఎన్.రాము, సుబ్బారెడ్డి, శివారెడ్డి, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# బాలల భద్రత సామాజిక బాధ్యత

**- ఆర్డిటి సెక్టర్ లీడర్ ఆదినారాయణ**

అగళి, నవంబర్ 17 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిటి అధికారి

బాలల భద్రత సమాజిక బాధ్యత అని, దీనికి స్వచ్ఛందంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆర్డిటి సెక్టారు లీడర్ ఆదినారాయణ అన్నారు. బాలల భద్రత, సామాజక భద్రత అనే అంశంపై అగళి కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆర్డిటి అధికారి ఆదినారాయణ అధ్యతన సమావేశం జరిగింది. బాలల హక్కుల వారోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ఎంపిపి రేణుకా కామరాజు మాట్లాడుతూ.. బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు, లైంగిక వేదింపుల నుంచి ఈ చిన్నారులను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలంటి వాటి కోసం ప్రభుత్వం కొత్తగా చట్టాలు తెచ్చిందని, కావున చిన్నారులను తక్కువ వయస్సుకే వివాహాలు చేయడం అనంతరం ప్రసవ సమయంలో నొప్పులు, బాధలతో మృత్యువాత పడుతున్నారని, అలాంటి వాటి నుంచి రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ చేయిచేయి కలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల లఘుచిత్ర ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్ర ప్రదర్శన ద్వారా చిన్నారులు అనుభవిస్తున్న కష్టాలను, ఇబ్బందులను కంటికి కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి మడకశిర రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున, డిప్యూటీ తహాశీల్దారు సుబ్బారావు, ఎంఇఓ చంద్రశేఖర్ నాయుడు, ఆర్డిటి ఉద్యోగి వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, కెజిబివి అధ్యాపకులు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎంఆర్ హులినాయకర్ అమృత మహోత్సవాన్ని జయప్రదం చేయండి

పావగడ, నవంబర్ 17 ప్రభాతవార్త


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మధుకర్

ఈ నెల 25న తుమకూరులోని శ్రీదేవి మెడికల్ కాలేజ్ ఆవరణంలో జరగబోయే డాక్టర్ ఎంఆర్ హులినాయకర్ అమృత మహోత్సవ సమిత ఆధ్వర్యంలో జరగబోయే డాక్టర్ హులినాయకర్ 75వ జన్మదిన వేడుకలను జయప్రదం చేయాలని ప్రజా ప్రగతి దినపత్రిక సబ్ ఎడిటర్ మధుకర్ కోరారు. శుక్రవారం స్థానిక పిడబ్ల్యూడి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా ప్రగతి దినపత్రిక సబ్ ఎడిటర్ సుధాకర్ మాట్లాడుతూ.. డాక్టర్ ఎం.ఆర్.హులినాయకర్ ధార్మిక, వైద్యం, విద్యా రంగాలలో అన్ని వర్గాల పేదవారికందరికీ ఎంతో సహాయ సహకారాలు అందించాడని కరోనా సమయంలో ఆయన చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. 75వ జన్మదిన వేడుకలను అమృత మహోత్సవ కార్యక్రమంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర చేతల మీదుగా డాక్టర్ ఎం.ఆర్.హులినాయకర్ ఆత్మకథను అంతరంగ అవలోకన గ్రంథాన్ని లోకార్పణ చేస్తున్నట్లు తెలిపారు. శ్రీదేవి మాసపత్రిక రెండవ వార్షికోత్సవ కార్యక్రమాన్ని కూడా అదే రోజు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి దాదాపు పదిఆవేల నుంచి 15వేల మంది దాకా హాజరవుతారు అన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా లాయర్ నాగేంద్రప్ప, మైలప్ప, కడమలకుంట శేషగిరి, నంజుండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో మండలాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి

**-ఎన్నికకు సహకరించిన పార్టీ అగ్రనాయకులు, ఎంపీటీలకు కృతజ్ఞతలు**

**-విలేఖరుల సమావేశంలో నూతన ఎంపీపీ యం.నరసింహులు**

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ యం.నరసింహులు


ఎంపీపీను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

అందరి సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఉరవకొండ మండల నూతన ఎంపీపీ యం.నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు ఎంపీపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎంపీపీ పదవి ఇచ్చారని ఆయన నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధికి ఎలా తోడ్పాటునందిస్తున్నారో ఉరవకొండ నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఎంతో సహకారం అందిస్తూ బీసీల అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని అందులో భాగంగా తొలుత చేనేత సామాజికవర్గానికి చెందిన చందా చంద్రమ్మ, ఇప్పుడు బోయ సామాజికవర్గానికి చెందిన తనను ఎంపీపీలను చేశారన్నారు. తన పదవీ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ బోయ లిఖిత, రజక కార్పొరేషన్ ఛైర్మెన్ రంగన్న, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, ధనుంజయ, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీపీను సన్మానించిన వివిధ శాఖల సిబ్బంది :** నూతన ఎంపీపీ యం.నరసింహులును మండల ఇంజనీర్ మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఈఓఆర్‌డీ చంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీల కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. స్థానిక ఛాంబర్‌లో ఎంపీపీను మర్యాదపూర్వకంగా కలిసిన వారు షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# 19న జిల్లా ఖోఖో జట్ల ఎంపిక పోటీలు

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీన ఆదివారం ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఖోఖో జిల్లా జట్ల ఎంపిక పోటీలు జరుగుతాయని ఖోఖో అసోసియేషన్ ప్రసిడెంట్ వై.భీమరెడ్డి, ఛైర్మెన్ నర్రా కేశన్న, కార్యదర్శి యం.నిరంజన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి పురుషులు, మహిళల సీనియర్ జట్లతోపాటు సబ్ జూనియర్ బాల, బాలికల జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని ఉదయం 10 గంటలకు క్రీడాకారులు తమ ఆధార్ కార్డులను తీసుకొని రావాలన్నారు. సబ్ జూనియర్స్ జట్లకు 01-10-210 తర్వాత జన్మించిన క్రీడాకారులు అర్హులన్నారు. ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 26 నుంచి 28 వరకు గుంటూరు జిల్లా నరసరావుపేట నగరంలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారన్నారు. పురుషులు, మహిళల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు డిసెంబర్ 8 నుంచి 10 వరకు ప్రకాశం జిల్లా మార్కాపురం నగరంలో జరుగుతాయన్నారు. ఇతర వివరాల కోసం ఫోన్ నంబర్లు 99661 17447, 94933 60686కు సంప్రదించాలని కోరారు.

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయండి..!

**-పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి


బ్రోచర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గడిచిన నాలుగున్నరేళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. ఉరవకొండ పట్టణంలోని సచివాలయం-4 పరిధిలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. (వైఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం జరుగగా ఆయన హాజరై స్థానిక గవిమఠం సమీపంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వైసీపీ జండాను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం-1లో ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సచివాలయం పరిధిలో గడిచిన 4 సంవత్సరాల్లో డీబీటీ, నాన్ డీబీటీ కింద ప్రజలకు 50.74 కోట్ల రూపాయలు లబ్ది చేకూరినట్లు తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నాయని ఇప్పుడు మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి సీయం లక్ష్యాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతిపక్ష టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత ఎంపీపీలు యం.నరసింహులు, కరణం పుష్పావతి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షుడు చంగల మహేష్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.యం.ఎస్.మీరాన్ బాషా, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, సచివాలయ కన్వీనర్ పచ్చి రవి, బ్యాళ్ల ప్రసాద్, వేమన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తదితరులు హాజరయ్యారు.

# కృష్ణాజలాల పునః పంపిణీ జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు నష్టం..!

**-20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష**

**-పోస్టర్లను విడుదల చేసిన సీపీఐ, అనుబంధ సంఘాలు**

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


30 గంటల నిరసన దీక్ష పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు

కృష్ణా జలాల పునః పంపిణీతో ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం జరుగుతుందని సీపీఐ ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి జె.మల్లికార్జున, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, వజ్రకరూరు మండల కార్యదర్శి డి.సుల్తాన్ అన్నారు. కృష్ణా జలాల పునః పంపిణీకు నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని నిరశిస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో ఈనెల 20, 21 తేదీల్లో జరిగే 30 గంటల నిరసన దీక్ష పోస్టర్లను శుక్రవారం వారు పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాలను పునః పంపిణీకై గెజిట్ నోటిఫికేషన్ విడుదలచేసిందని దాన్ని సీపీఐపార్టీతీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఈ నోటిఫికేషన్‌వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిసినప్పటికీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపడంలేదన్నారు. 30 గంటల నిరసన దీక్షకు పెద్దఎత్తున అన్నివర్గాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చక్రధర్, చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సమాజ సేవకులు జర్నలిస్టులు

**-సన్మాన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు**

ఉరవకొండ, నవంబర్ 17 ప్రభాతవార్త


వార్త విలేఖరి కె.ఆనంద్ రావును సన్మానించిన లయన్స్‌క్లబ్ ప్రతినిధుల దృశ్యం

పగలు రాత్రన్న తేడాలు లేకుండా ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని శ్రమించే జర్నలిస్టులు నిజమైన, నిస్వార్థ సమాజ సేవకులని లయన్స్ క్లబ్ అధ్యక్షులు యం.సి.జయకృష్ణ, కోశాధికారి బి.శ్రీరాములు తదితరులు అన్నారు. జాతీయ జర్నలిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉరవకొండ లయన్స్ క్లబ్ శుక్రవారం విలేఖరులను ఘనంగా సన్మానించింది. పట్టణంలోని స్థానిక క్లబ్‌స్టడీ, యోగాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో 'వార్త'దినపత్రిక నియోజకవర్గ విలేఖరి కె.ఆనంద్‌రావుతోపాటు పలువురు విలేఖరులకు షాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేసింది. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా జరిగే సంఘటనలను సేకరించి వాటికి అక్షర రూపం ఇచ్చి ప్రజల ముందుంచుతున్న విలేఖరులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించడం ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. సమాజంలో ఎక్కడ అవినీతి అక్రమాలు జరిగినా వత్తిడులను తట్టుకొని విశ్లేషనాత్మక కథనాలు అందిస్తూ సేవ చేస్తున్న వారిని సన్మానించి గౌరవించడం మన బాధ్యతని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సప్తగిరి మల్లికార్జున, పి.జి.ఎస్.నూర్ మహమ్మద్, టి.గణేష్ బాబు, యం.సి.నాగభూషణ, కొమ్మసాని బాలచంద్ర, సి.నాగేశ్వరరావు బి.లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ టిపిఒగా అప్పస్వామి బాధ్యతల స్వీకరణ

గుత్తి, నవంబర్ 17 ప్రభాతవార్త


అధికారి బాధ్యతలు చేపట్టిన దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక విభాగం టిపిఒగా అప్పస్వామి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తున్న అబ్దుల్‌సత్తార్ గుంతకల్లుకు బదిలీ కాగా ఆ స్థానం ఖాళీగా వుండడంతో ఈ స్థానంలో 12వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇతనిని ఇనచార్జ్ టిపిఒగా నియమిస్తూ డిటిసిపిఒ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు పర్యవేక్షణలో బాధ్యతలు చేపట్టారు. తదుపరి మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మెన్ వరలక్ష్మిలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# రాజకీయ కక్షలకు మొక్కలు బలి చేయవద్దు

**- పరిటాల శ్రీరామ్**

తాడిమర్రి, నవంబర్ 17 ప్రభాతవార్త


దాడితోటలో మొక్కలు పంపిణీ చేస్తున్న శ్రీరామ్

యల్లనూరు, పుట్లూరు తదితర ప్రాంతాల్లో ఉన్న విష సంస్కృతిని ధర్మవరం ప్రాంతానికి పరిచయం చేయవద్దని పరిటాల శ్రీ రామ్ పేర్కొన్నారు. శుక్రవారం తాడిమర్రి మండలం దాడితోట గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పరిటాల శ్రీరామ్ మొక్కలు పంపిణీ చేసి మొక్కల ఆవస్యకతను ప్రజలకు వివరించారు. ఇటీవల కాలంలో చీనీ చెట్లను నరికే సంస్కృతిని తాడిమర్రి మండలంలో కూడా వైకాపా నాయకులు ప్రారంభించారని, ఇటువంటి విష సంస్కృతి సరికాదన్నారు. మొక్కల పెంపకం వల్ల మనశ్శాంతిని పొందవచ్చని, అలా అవి పెరిగే కొద్ది తమలో కూడా మంచితనం పెరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కూచిరాము, మాజీఎంపిపి కొనెదలరాజశేఖర్, ధనుంజయ్‌నాయుడు, బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, శివంపల్లి హరినాథ్, రవీంద్రరెడ్డి, గణేష్, పాపానాయుడు, రఘు తదితరులు పాల్గొన్నారు. నిడిగల్లు సర్పంచు భూషణ, పెన్నదరి మాజీ సర్పంచు విశ్వనాథ్, దాడితోట గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పరిటాల శ్రీరామ్‌కి పూలమాలలతో స్వాగతం పలికి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త


మృతి చెందిన వ్యక్తిని పరిశీలిస్తున్న పోలీసులు

వెస్ట్ బెంగాల్ రాష్ట్రం, జోట్ కస్తూరి మండలానికి చెందిన ఇస్లాం 22 సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులతో చెన్నేకొత్తపల్లి, మండలం నాగసముద్రం రైల్వే స్టేషన్ దగ్గర ఒక చెట్టుకి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు మే రకు, వెస్ట్ బెంగాల్ రాష్ట్ర వెస్ట్ బెంగాల్‌రాష్ట్రం, జోట్ కస్తూరి మండలానికి చెందిన ఇస్లాం(22) సన్ ఆఫ్ ఖరీముద్దీన్, అను వ్యక్తి సుమారు రెండునెలల క్రితం రైల్వే కాంట్రాక్టు పనులకోసం చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే కాంట్రాక్ట్ కూలీ పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు, ఇస్లాం, కుటుంబ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ, మనస్థాపానికి గురై చెన్నేకొత్తపల్లి మ ండలం నాగసముద్రం రైల్వే స్టేషన్ సమీపంలో గల శుక్రవారం మధ్యాహ్నం ఒక చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఇస్లాంకు ఒక కొడుకు ఉన్నాడు. ఇస్లాం భార్య పేరు సరీఫా ఉన్నారు. చెన్నేకొత్తపల్లి, పోలీసులు కేసు నమోదు చేసుకుని దార్యప్తు చేసుకున్నారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


వ్యాసరచన పోటీల్లో నిర్వహిస్తున్న దృశ్యాలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో శుక్రవారం 56 జాతీయ గ్రంథాలయ వారో త్సవాలలో భాగంగా నాలుగవ రోజు గ్రంథాలయ ఆవరణంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు గ్రంథాలయ అధికారి, జి.కృష్ణయ్య, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు, రంగారెడ్డి, ఉపాధ్యాయులు నల్లప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి విద్యార్థులు గ్రంథాలయంలో జరిగే వ్యాసరచన పోటీలో పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అలాగే చెన్నేకొత్తపల్లి రాఘవేంద్ర విద్యాలయం విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు, నాని స్వామి పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రామగిరి, నవంబర్ 17 ప్రభాతవార్త


వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రామగిరి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాల, జడ్పిహైస్కూల్, ఏపి మోడల్ స్కూల్‌లో జూనియర్స్‌కు గ్రంథాలయాలు వాటి ఆవశ్యత, సీనియర్స్‌కు కృత్రిమ మేధా అను అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించి, వాటిలో పిల్లల ప్రతిభను గుర్తించి వారికి బహుమతులు అందించి ప్రోత్సహించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో లేఖన శక్తి పెంపొందుతుంది అని, ఆలోచన సామర్థ్యంమెరుగుపడుతుంది అని తెలియజేస్తూ, బాల్యదశ నుంచి విద్యార్థులను ఇలాంటి పోటీలలో పాల్గొనుటకు ప్రోత్సహించాలని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రంథాలయ సంస్థ వారిని మనస్ఫూర్తిగా అభినందించాలని తెలియజేశారు. అనంతరం గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ.. వ్యాసరచనలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వారోత్సవాలు ముగింపు రోజు బహుమతి ప్రధానం చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేష్, జెడ్పి హైస్కూల్, కెజిబివి మోడల్‌స్కూల్, ఉపాధ్యాయులు, పాటశాల విద్యార్థిని విద్యార్థులు రామాంజినేయులు పాల్గొన్నారు.

# గేట్స్‌లో 32 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

గుత్తి, నవంబర్ 17 ప్రభాతవార్త


ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ శివారు ప్రాంతంలోని అటానమస్ గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 32 మంది విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రాంగణంలో శుక్రవారం బెంగుళూరుకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఎక్స్‌ఎల్ఆర్ సంస్థ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎంసిఎ విభాగానికి చెందిన 32 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి సంవత్సరానికి 4 లక్షల రూపాయల వేతనం వుంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన వారిని కళాశాల ఎండి రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ సూరయ్య, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్‌లు అభినందించారు. భవిష్యత్తులో విదా ర్యర్థుల సౌకర్యార్థం క్యాంపస్ మేళా నిర్వహించడం జరుగుతుందని యాజమాన్యం పేర్కొంది.

# రైతుల సమస్యలు పరిష్కరించాలి

కదిరి, నవంబర్ 17 ప్రభాతవార్త

రైతులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలు పరిష్క రించాలని ఓపిడిఆర్ జాతీయ అధ్యక్షులు భాస్కర్‌రావు ప్రధాన కార్యదర్శి రామ్‌కుమార్‌లు తెలి పారు. శుక్రవారం కదిరి పట్టణ ంలో వారు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు వలస బాట పడుతున్నారని మరికొందరు అప్పులు చేసి పంట సాగు చేస్తే పెట్టుబడి రాక అప్పుల బాధతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సి న బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, బాలకృష్ణ యాదవ్, రవికుమార్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేయాలి

## - మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు యల్లమరాజు

కదిరి, నవంబర్ 17 ప్రభాతవార్త



ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న యల్లమరాజు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 395లో సడలింపులు చేసి అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రావుకు మహాజన జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు యల్లమరాజు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్‌తో ప్రామాణికం కాకుండా 3 సెంట్ల స్థలం, 5 లక్షలు పక్కా గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

## - పరిశీలించిన లైబ్రేరియన్ క్రిష్ణకిషోర్‌రెడ్డి

కదిరి, నవంబర్ 17 ప్రభాతవార్త



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పరిశీలిస్తున్న లైబ్రేరియన్ క్రిష్ణకిషోర్‌రెడ్డి

56వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలో విద్యార్థులకు గ్రంథాలయ ఆవిష్కరణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు లైబ్రేరియన్ క్రిష్ణ కిషోర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు జనార్ధన్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది ఛాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# పత్రాల పంపిణీ

కదిరి, నవంబర్ 17 ప్రభాతవార్త



మాట్లాడుతున్న అధికారులు

రూరల్ మండల పరిధిలోని అలంపూరులో శుక్రవారం 115 మంది లబ్దిదారులకు జగనన్న శాశ్వత భూ హక్కు-గృహ హక్కు పథకం యొక్క యాజమాన్య హక్కు పత్రాలను ఎంపిడిఓ అంజినప్ప, తహశీల్దారు సునీతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రజి నీస్‌రెడ్డి, ఎంపిటిసి కుమార్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మమత, విఆర్ఓ జగన్‌మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# . వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిబాటలో నడిపిస్తాం

## - సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి ప్రభాకర్

ముదిగుబ్బ, నవంబర్ 17 ప్రభాతవార్త




జాతీయ జెండా వద్ద వందనం చేస్తున్న దృశ్యం

వ్యవసాయ సహకార వారోత్స వాలు ఘనంగా శుక్రవారం నిర్వ హించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పుర్క స్కరించుకుని నవంబన్ 14 నుండి 20వతేదీ వరకు సహకార వారోత్స వాలు జరుగుతాయని సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి ప్రభాకర్ తెలిపారు. సహకార రంగానికి కృషి చేసి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకారం అందించిన ందుకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సహకార బ్యాంకు ద్వారా కేవలం క్రెడిట్ బిజినెస్ కాకుండా నాన్ క్రెడిట్ బిజినెస్ అయిన ఫర్టిలైజర్, ఫెస్టిసీడ్స్, వ్యవసాయం ంగానికి కావాల్సి న విత్తనాలు, గ్యాస్ ఏజెన్సీలు ఏర్పాటు చేసుకుని సంఘం అభివృద్ధికి ప్రజలు పాటుపడాలని ఆయన సూచించారు. ఈ వారోత్స వాల్లో రైతులు పాల్గొని సహకార సంఘం ఏ విధంగా అభివృద్ధి చెందాలో తమ సలహాలు ఇవ్వాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, స్థానిక ఎడిసిసి బ్యాంకు మేనేజర్ గోపాల్, అసిస్టెంట్ మేనేజర్లు వెంకటరమణమ్మ, కీర్తి, సాగర్, రాళ్ల అనంతపురం సిఇఒ మహేష్‌బాబు, ముదిగుబ్బ సొసైటీ సిఇఒ శ్రీనివాసులు, సిబ్బంది వైకుంఠవాసరెడ్డి, మౌలా, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

ముదిగుబ్బ, నవంబర్ 17 ప్రభాతవార్త



ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు

మండల కేంద్రమైన ముదిగుబ్బ పాతూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద మోటర్‌సైకిల్‌ను బొలెరో వాహనం ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నారాయణమ్మ, వెంగముని వ్యవసాయ పనులు ముగించుకుని మోటర్‌సైకిల్‌పై ఇంటికి వెళుతున్న సమయంలో తప్పతాగి బొలెరో వాహనాన్ని డ్రైవింగ్ చేస్తూ రాంగ్‌రూట్‌లో వచ్చి మోటర్‌సైకిల్‌ను ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వెంగమునికి కాలు విరగడంతో అతన్ని అత్యవసర చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన నారాయణమ్మను కూడా బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో వున్న డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బిగ్ స్క్రీన్‌పై భారత్ ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్

## - ఏసిఏ ఆధ్వర్యంలో 19న రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఏర్పాటు - అందరికి ఉచిత ప్రవేశం

## - ఏసిఏ కార్యదర్శి ఎస్.ఆర్ గోపినాత్ రెడ్డి వెల్లడి

అనంతపురం క్లాక్‌టవం,నవంబర్ 17,ప్రభాతవార్త: ప్రపంచ కప్‌లో భాగంగా ఈ నెల 19న భారత్,ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగనున్న ఫైనల్ మ్యాచ్ అభిమానులు పెద్ద స్క్రీన్‌ల (ప్యాన్ ఏరినా) పై తిలకించేదుకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఏసిఏ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్నట్లు కార్యదర్శి గోపినథ్‌రెడ్డి వెల్లడించారు. స్టేడియంలో ఉన్న వాతవరణాన్ని కల్పించి ఆనందంగా మ్యాచ్‌ను చూసేందుకు వేశంలో ఏక్కడ లేని విధంగా మొట్టమొదట ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్‌ను అభిమానులు ఉచితంగా విక్షించవచ్చునని తెలిపారు. అక్కడ ఫుడ్ కౌంటర్లు ఉంటయన్నారు. పెద్ద స్క్రీన్‌లను అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసేందుకు అడిగిన వెంటనే అనుమతులిచ్చిన ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

నల్లమాడ, నవంబర్ 17 ప్రభాతవార్త,



విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న దృశ్యం

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఈయేడు మొదటి మూడు స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థినులకు శుక్రవారం నగదు ప్రోత్సా హకాలు అందించారు. 1991-92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన అమెరికాలో ఉంటున్న నల్లమాడకు చెందిన ఆర్ఎస్ ప్రశాంత్ దుశాయ్ ప్రథమ బహుమతి కింద రూ.10వేలు నగదు సమకూర్చారు. ఈ మొత్తాన్ని రొద్దం నారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్టు చేతుల మీదుగా మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన బెస్త మహీంద్రకు అందజేశారు. అలాగే ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన దామోదర్‌నాయక్‌కు సోమగుట్టపల్లికి చెందిన సోమగుట్ట యంగారెడ్డి మెమోరియల్ ట్రస్టు రూ.6వేలు, తృతీయ స్థానంలో నిలిచిన నిఖిల్‌సాయికు నల్లమాకు చెందిన జబ్బార్‌ఖాన్ మెమోరియల్ ట్రస్టు రూ.5వేలు నగదు ప్రోత్సా హకాలు అందించారు. అలాగే పదవ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థినీ రిజ్వానకు చదివే హరిప్రసాద్ రూ.3వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లీలారాణీ, ఉపాధ్యాయులు శ్యామ్ ప్రసాద్, సురేష్, కెఎల్‌ఎన్ రెడ్డి, పూర్వ విద్యార్థులు ఎన్ఇ రామాంజినేయులు, సలాంఖాన్, సుధాకర్‌రెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం వాచ్‌మెన్ మృతికి నివాళి



తలారి ఆంజినేయులు ఫైల్‌ఫోటో



కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సహకార సంఘం అధ్యక్షుడు జయ చంద్రారెడ్డి

నల్లచెరువు, నవంబర్ 17, ప్రభాతవార్త:

నల్లచెరువు సహకార సంఘం వాచ్‌మెన్ తలారి రామాంజినేయులు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ సహకార సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి తీవ్ర విఛారాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళ ులు అర్పించారు. అనంతరం మృతుడు తలారి రామాంజినేయులు భార్యకు అంత్యక్రియల నిమిత్తం రూ. 8వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తలారి అంజినేయులు సహకార సంఘం రైతాంగానికి చేసిన సేవలను సహకార సంఘం అధ్యక్షులు కొనియాడారు. ఆయన మృతి రైతాంగానికి తీరని లోటుగా పేర్కొన్నారు. సహకార సంఘం వాచ్‌మెన్ మృతి పట్ల నివాళులు అర్పించిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్‌లు చం ద్రశేఖర్‌రెడ్డి, ఆదిమూర్తి, వైసిపి నాయకులు దశరథరామయ్యనాయుడు, ఎంపిటిసిలు రామాంజినేయులు, కోనపల్లి నరసింహారెడ్డి, సహకార సంఘం సిబ్బంది లక్ష్మీపతి నాయుడు, శ్రీనివాసులు తదితరులు నివాళులు అర్పించారు.

# ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి...

## -మండలంలోని వీధులలో పర్యటించిన పంఛాయతీ కార్యదర్శులు

## -మురుగునీరు రోడ్డుపై వదిలితే చర్యలు తప్పవు

నంబులపూలకుంట, నవంబర్ 17, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వీధు లలో ఇళ్ల నుండి మురుగునీరు వస్తుండటంతో శుక్రవారం గ్రామ పంఛాయతీ కార్యదర్శులు రమేష్ బాబు,ముబారక్‌లు వీధులలో పర్యటిస్తూ ప్రజలందరికీ అవగా హన కల్పించారు. రోడ్లపై మురుగునీరు రాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృత ం అయితే చర్యలు తప్పవన్నారు.

# ఆర్ఐపీఎల్ ఫ్యాక్టరీ బంద్ చేయాలంటూ ప్రతిఘటన



జిల్లాధికారి కార్యాలయం వద్ద ప్రతిఘటన జరుపుతున్న నరసింగపుర గ్రామప్రజలు

బళ్లారి, నవంబర్17, ప్రభాతవార్త; జిల్లాలోని సందూరు తాలూకా నరసింగపుర గ్రామ సమీపంలో గల ఆర్ఐపీఎల్(బీఎంఎం) స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీని శాశ్వతంగా బంద్ చేయాలని కర్ణాటక రైతు సంఘం పదాధికారుల నేతృత్వంలో నరసింగపుర, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తూ ప్రతిఘటన చేపట్టారు. జిల్లాధికారి కార్యాలయంలో శుక్రవారంనాడు ప్రదర్శన జరిపిన రైతులు నరసింగపుర గ్రామంలో గల ఆర్ఐపీఎల్ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ కారణంగా తీవ్ర కాలుష్యం బారినపడి అనారోగ్యంబారిన పడాల్సి వచ్చిందని, ఇప్పటికే వృద్ధులు, పిల్లలు వివిధ జబ్బులతో మంచం పట్టారని, సదరు ఫ్యాక్టరీ కారణంగా పరిసర మాలిన్యం విపరీతమై తాము వేసుకున్న పంటలు సైతం ఫ్యాక్టరీ వెదజల్లే ఫౌడర్ పడడంతో పంటలు హానీకి గురయ్యాయని ఆరోపించారు. చెరువులు, కుంటల్లో నీరు తాగిన పశువులు, కుక్కలు, జంతుజాలం మృతిచెందుతున్నాయని, దీనికి కారణం ఫ్యాక్టరీ విషపూరిత రసాయనాలు, చెరువు, కుంటల్లో చేరినందువల్లేనని ఆరోపించారు. ప్రతిరోజూ ఫ్యాక్టరీ నుంచి వస్తున్న పొగ కాలుష్యం, ధూళి కణాలు తమ ఇళ్ల మీద, అన్నం తినే ప్లేట్లపై పడుతుండడంతో తమకు టీబీ, కేన్సర్ తదితర దీర్ఘకాలిక జబ్బులకు గురికావాల్సి వచ్చిందని చెప్పారు. తక్షణమే జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకొని నరసింగపుర గ్రామ పంచాయతీ పరిధిలోని రంజిత్‌పుర, విఠల్‌నగర్, ఆకాష్‌నగర్‌క్యాంపు, దోనిమలై గ్రామాల ప్రజలను కాపాడేందుకు ఆర్ఐపీఎల్ ఫ్యాక్టరీని బంద్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతిఘటనకు నేతృత్వం వహించిన రైతుస ంఘం అధ్యక్షుడు డి.నీలకంఠ, జి.కె.రమేష్‌కుమార్‌లు విజ్ఞప్తి చేశారు. సదరు గ్రామాల్లో 90 శాతం మేరకు నిరుపేద రైతులు, రైతు కార్మికులు జీవనం సాగిస్తున్నారని, ఫ్యాక్టరీ కారణంగా తాము రోగాలబారిన పడుతున్నట్లు ఫ్యాక్టరీని బంద్ చేయనిపక్షంలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని జిల్లాధికారి కార్యాలయ అధికారికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంలో పై గ్రామాలకు చెందిన రైతులు జి.కె.నాగరాజ్, కె.చౌడప్ప, మల్లికార్జున, మరళిసిద్దేశ్వర, హెచ్.ఈరన్న, హెచ్.గంగన్న, హెచ్.కుబేర, ఎన్.గురుమూర్తి, భీమలింగప్ప, ఎస్.మంజునాథ్, దేశి సుబ్బయ్య తదితర వందలాది మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీసీఐ అండర్-19 (పురుషుల) కూచ్ బెహార్ ట్రోఫి ప్రారంభం

అనంతపురం క్లాక్‌టవర్, నవంబర్ 17,ప్రభాతవార్త: అనంతపురం ఆర్డీటి గ్రౌండ్ నందు శుక్రవారం ఆంధ్రా,తమిళనాడు మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. ఆంధ్రా నుంచి కెహెచ్ వీరారెడ్డి, టి.ప్రదీప్ రెడ్డి ఆరంగేట్రం చేశారు. మ్యాచ్ రిఫరీ బాలకృష్ణ ముస్కిన్ మ్యాచ్ ప్రారంభానికి ముందు అన్ని ఏర్పాట్లను తనఖీ చేశారు. ఇద్దరు కెప్టెన్‌లు ఎస్‌ఎండి తౌఫిక్, ఆంధ్రి సిద్ధార్థలు టాస్ వేశారు. ఆధ్రా టాస గెలచి ఫీల్డింగ్ ఎంచు కుంది.



మొదటి రోజు ఆంధ్రా బౌల ర్లపై తమిళ బ్యాటర్లు ఆధిత ద్యం చెలాయించారు. మొదటి రోజు 90 ఓవర్లలో 3 వికెట్లు కొల్పోయి 253 పరుగులు చేశారు. ప్రేనిక్ అద్బుతంగా చెంచరి సాధించా డు. ఆంధ్రా ఆరంగేట్ర ఆటగాడు టి.ప్రదీప్ రెడ్డి కూచ్ బెహార్ ట్రోఫి లో 2 వికెట్లు సాధిం చాడు. ఆర్గ్ కమిటి సభ్యులు ఇంచార్జ్ కె,మధు ఆచారి, కోశాదికారి షబ్బీర్ ఆహమ్మద్, జాయింట్ సెక్రటరీ వి.బీమ లింగారెడ్డి, ఫుడ్ ఇంచార్జ్ రవికాం త్, లైజన్ అధికారులు అన్సా ర్ ఖాన్, నజీర్ అహమ్మద్, మహేశ్వర్, ఆర్.కుమార్, కె.నరేష్ తదితరులు తనిఖీ చేశారు. మరో వడు రోజుల పాటు మ్యాచ్ కొనసాగుతుంది.

సెంచరీ సాదించిన ప్రెనిక్

# ధర్మప్రచార వారోత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త



ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న దృశ్యం

ధర్మప్రచార వారోత్స వాలకు హాజరు కావాలని కోరుతూ శ్రీఅశ్వత్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శుక్రవారం ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. పెద్దపప్పూరు మండలం శ్రీఅశ్వత్థం పుణ్యక్షేత్ర ంలో వెలసిన శ్రీఅశ్వ త్థనారాయణసా ్వమి, శ్రీచక్ర భీమలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఈ నెల 23వతేదీ నుండి ధర్మప్ర చార వారోత్స వాలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను వారు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో అశ్వత్థం ఆలయ సిబ్బంది గురప్ప, అర్చకులు బాలుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పుట్లూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

మండలంలో ఇటీవల జరుగుతున్న పగటిపూట దొంగతనాలు, రాత్రి వేళ కేబుల్‌వైర్ల చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని కందికాపుల, కడవకల్లు, ఓబుళాపురం, మడ్డిపల్లి గ్రామాలను సందర్శించి పగటిపూట దొంగతనాలు, రాత్రి వేళ కేబుల్ వైర్ల చోరీల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత ్తల గురించి ఆయన తెలియచేశారు. గ్రామంలో సమస్యలు ఏర్పడితే వెంటనే తెలపాలన్నారు. సైబర్ నేరాలు, మట్కా, గ్యాంబ్లింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా వుండాలని ఆయన గ్రామస్తులకు తెలియచేశారు.

# అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, నవంబర్ 17 ప్రభాతవార్త



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు, రాఘవేం ద్రకాలనీలో వున్న అగాపే వృదా ్ధశ్రమంలో శుక్రవారం దూదికూరి మనోహర్ నాయుడు, సువర ్ణ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేసినట్లు ఆశ్రమ నిర్వా హకులు బత్తుల ప్రసాద్ తెలిపా రు. కార్తీకమాసం పురస్కరించ ుకుని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలు రవీంద్ర, వంశీ, స్నేహితులు రుద్రయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు. మరియమ్మ కుటుంబసభ్యులు రాణి, రాజారావు, వసంత, అనిల్‌కుమార్, రంగమ్మ, మేరి, వృద్ధులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి - ఏబివిపి

తాడిపత్రిరూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలని ఏబివిపి ప్రాంగ సహస్ర సంఘటన మంత్రి సుమన్ పేర్కొన్నారు. మండలం లోని రావివెంకటాంపల్లి గ్రామం లోని సాయిసిద్దార్థ కళాశాలలో విభాగ్ అభ్యాస వర్గ అనంత పురం, సత్యసాయి జిల్లాల ఎబి విపి శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు దేశాన్ని గురించి ఆలోచించి దేశభక్తులుగా తయారు అయి భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టడమే లక్ష్యంగా విద్యార్థులు సమాజంలో పనిచేయాలని ఆ విధంగా విద్యార్థులను ఎబివిపి కార్యకర్తలు సమాజంలో పనిచేయాలని పిలుపునిచ్చారు. సాధారణమైనటువంటి విద్యార్థులను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దేటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఎబివిపి అని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురళీధర్‌రావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో కొత్త కార్యకర్తలు నూతన బాధ్యతలు చేపట్టారని విభాగ్ కన్వీనర్ అఖిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, భూపాల్, మంజు, సాయికార్తీక్, ఎబివిపి రెండు జిల్లాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికి న్యాయం

తాడిపత్రిరూరల్, నవంబర్ 17 ప్రభాతవార్త



సమస్యలను తెలుసుకుంటున్న సాయిప్రతాప్‌రెడ్డి

వైసిపి ప్రభుత ్వంలో అర్హులందరికి న్యాయం చేకూ రుతోందని యువన ాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం ఆయన పట్ట ణ సమీపంలోని గన్నెవారి పల్లికాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలోని ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు 2024 ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన ఎంఎస్ రాజు

యల్లనూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



కుటుంబసభ్యులతో ఎంఎస్ రాజు

మండలంలోని కూచివారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు వేణుగోపాల్ నాయుడు తల్లి రామలక్ష్మమ్మ ఇటీవల మృతి చెందారు. దీంతో ఎంఎస్ రాజు శుక్రవారం కూచివారిపల్లి గ్రామానికి చేరుకుని ఆయన కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో యల్లనూరు, పుట్లూరు మండలాల టిడిపి నేతలు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రస్తుత పరిస్థితిని ఎంఎస్ రాజు గ్రామస్తులతో ఆరా తీశారు. వివిధ గ్రా మాలకు చెందిన యువకులు ఆయనను కలిసి పలు విషయాలపై చర్చించారు.

# బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్‌గా కుందూ శ్రీనివాసులరెడ్డి

పుట్లూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



సందిరెడ్డి శ్రీనివాసులుకు పూలమొక్క అందచేస్తున్న దృశ్యం

భారతీయ జనతాపార్టీ పుట్లూరు మండల అధ్యక్షులుగా వున్న కుందూ శ్రీనివాసులరెడ్డిని శింగనమల నియోజకర్గం కో కన్వీనర్‌గా నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసు లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుందూ శ్రీనివా సులరెడ్డి శుక్రవారం జిల్లా అధ్య క్షులు సందిరెడ్డి శ్రీనివా సులును మర్యాదపూర్వ కంగా కలిసి పూలమొక్క అందచేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శింగన మల నియోజకవర్గంలో బిజెపి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాసులరెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటయ్య, ఎంవి సుబ్బయ్య, కోశాధికారి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

## - కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా వైసిపి ప్రభుత్వంలో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 18వవార్డులో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# భాజపా కో కన్వీనర్‌గా పొట్టే గంగాధర్ ఎంపిక

యాడికి, నవంబర్ 17 ప్రభాతవార్త



పొట్టే గంగాధర్

భారతీయ జనతాపార్టీ తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం కో కన్వీనర్‌గా యాడికి మండలానికి చెందిన పొట్టే గంగాధర్‌ను అధిష్టానం ఎంపిక చేసినట్లు శుక్రవారం భాజపా నాయకులు తెలిపారు. తనమీద నమ్మకం వుంచి ఈ పదవిని అప్పగించినందుకు భాజపా నాయకులకు గంగాధర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరింత అంకిత భావంతో భాజపా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# రాయలసీమ సహకార శిక్షణ కేంద్రంలో అఖిలభారత సహకార వారోత్సవాల వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త

స్థానిక రాయలసీమ సహకార శిక్షణా కేంద్రంలో రాయలసీమ సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షతన సహకార వార్సో వాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ ఎం.లిఖిత, అనంతపురం జిల్లా సహకార ఆడిట్ అధికారి నాగరాజు, విశ్రాంత సిఇఒ నరసింహారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, బహుళ రాష్ట్ర సహకార సంఘాలు కృత్రిమ మేదస్సు, యంత్ర అభ్యాసం, బ్లాక్చైన్ టెక్నాలజీలను ఉపయోగించడంపై దృష్టి సారించాలన్నారు. ఆడిట్ అధికారి నాగరాజు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను డిజిటలీకరణ చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతలో ఒకటిగా మారిందన్నారు. దీని కోస ం ప్రభుత్వం 2516 కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. దీని ద్వారా ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దాదాపు 4 లక్షలు పొంది తమ సామర్థ్యాన్ని మెరుగు పర్చు కోబోతు న్నాయన్నారు. విశ్రాంత సిఇఒ నరసిం హారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు సులభతరం వ్యాపారం చేయడంలో మన సహకార సంఘాలు ప్రస్తుత ప్రభుత్వాలు



మాట్లాడుతున్న బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత

తోడ్పాటు నిస్తూ సంఘాల్లో సుల భతరంగా వ్యాపారం చేయడానికి పెట్రోల్ బంకులను అదే విధంగా ఎలక్ట్రానిక్ చార్జింగ్ స్టేషన్లు, ఔషధ స్టోర్లు నిర్వహించటానికి సులభతరంగా లైసెన్స్ పొందడానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందని దీనిని సంఘాలు సద్విని యో గం చేసుకోవా లన్నారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ సహకార సంఘాలను లాభాలబాటలో పయనించడానికి సహకారశాఖ సిబ్బందికి సహకార సంఘాల పాలకవర్గం, సిబ్బందికి తరుచూ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తూ వాటి నిర్వహణ కొరకు తగిన నైపుణ్యతకు శిక్షణ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యంలో శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియచేశారు.

# జిల్లాలో నూతన ఖనిజాన్వేషణకు కృషి చేస్తున్నాం

## - జిల్లా భూగర్భగలనుశాఖ అధికారి వై.నాగయ్య

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త



మాట్లాడుతున్న అనంతపురం జిల్లా గనులశాఖ అధికారి నాగయ్య

అనంతపురం జిల్లాలో నూతన ఖనిజాలను అన్వేషించి ప్రభుత్వానికి అదనపు ఆదాయం చేకూర్చడానికి తమ శాఖ పరిధిలో కృషి చేస్తున్నట్లు జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి వై.నాగయ్య తెలిపారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఆగస్టు చివరికి గనుల లీజు తీసుకున్న లబ్దిదారుల గడువు ముగిసిందని ప్రభుత్వం నిర్దేశించిన లీజు చెల్లించిన గనుల లీజుదారులకు మాత్రమే లీజు గడువు పొడిగింపు చేశామన్నారు. గనుల వేలముకు సంబంధించి ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఏజెన్సీ అందించే ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని అక్రమ రవాణాదారులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది 179 కేసులుపెట్టడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు 43 లక్షల 35 వేల ఆదాయాన్ని గడించామని ఆయన తెలిపారు.

